జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం, ఫిబ్రవరి 19, 2024 పేజీలు 05



# వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం

మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు



# గుమ్మి పుల్లయ్య పోరాటం మరువలేనిది

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

గుమ్మి పుల్లయ్య స్మారక స్థూపం ఆవిష్కరణ

వేములవాడ, ఫిబ్రవరి 18, (ప్రజా జ్యోతి): వేములవాడ పట్టణంలో తెలంగాణ సాయుధ పోరాటయోధుడు గుమ్మి పుల్లయ్య స్మారక స్థూపాన్ని సీపీఐ జాతీయ నాయకులు చాడా వెంకటరెడ్డితో కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో తనదైన పోరాటం చేసి పీడిత ప్రజలకు అండగా నిలిచిన వేములవాడ పట్టణానికి చెందిన మహా నాయకుడు గుమ్మి పుల్లయ్య స్మారక స్థూపాన్ని ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. భావితరాలకు ఆయన ఆలోచన విధానం పోరాటపటిమా ఈ స్థూపాన్ని చూసినప్పుడు ఒక స్ఫూర్తిగా ఉంటూ వారి అడుగుజాడల్లో నడవడానికి, ఒక చిహ్నంగా ఉంటుందన్నారు. గుమ్మి పుల్లయ్య పేద ప్రజల హక్కుల కోసం,అణగారిన వర్గాల కోసం పోరాటం చేస్తే వారి కుమారులు సామాజిక దృక్పథంతో,కరోనా సమయంలో వారు చేసిన సేవలను కొనియాడారు. ఆనాడు ఇక్కడి ప్రాంతంలో అణిచివేయబడుతున్న పేద ప్రజల కోసం, వారి హక్కుల కోసం చేసిన పోరాటాన్ని గుర్తుచేశారు. గుమ్మి పుల్లయ్య ఆలోచనలు ముందుకు తీసుకెళ్తు పేద ప్రజల అభ్యున్నతికి కృషిచేస్తానని తెలిపారు.

## బీసీ కులగణనతో రాష్ట్రంలో బీసీలకు రాజ్యాధికారం

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు

అసెంబ్లీలో తీర్మానం పట్ల హర్షం



సిరిసిల్ల, ఫిబ్రవరి 18, (ప్రజాజ్యోతి): బీసీ కులగణనతో తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రాజ్యాధికారం సాకారం అవుతుందని పర్శ హన్మాండ్లు అన్నారు. బీసీ గుణగణనపై అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సిరిసిల్ల

## ఆటో డ్రైవర్ల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



గోదావరిఖని, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) ఆటో డ్రైవర్ల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని ఉందని రామగుండం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు.ఆదివారం సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద గద్దెల వద్ద జరిగిన కార్యక్రమానికి ఆయన




## సిరిసిల్లకు కేటీఆర్ చేసిందేమీ లేదు

సొంత ప్రయోజనాలకే కాళేశ్వరం నీళ్ళు

అభివృద్ధి పేరిట ఇసుక, నీళ్ళతో ఖజనాల దోపిడీ

సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కెకె మహేందర్ రెడ్డి

సిరిసిల్ల, ఫిబ్రవరి 18, (ప్రజాజ్యోతి): నీటిపారుదల అంశంలో సిరిసిల్లకు కేటీఆర్ చేసిందేమీ లేదని, సొంత ప్రయోజనాలకే కాళేశ్వరం నీళ్ళు వాడుకున్నారని కాంగ్రెస్ పార్టి సిరిసిల్లా నియోజకవర్గ ఇంచార్జ్ కెకె మహేందర్ రెడ్డి అన్నారు. శాసన సభ సమావేశంలో సిరిసిల్ల ప్రాంత ఇరిగేషన్ పై కేటిఆర్ చేసిన

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
జర్నలిస్టులు కావలెను
మీకు రాసే దమ్ముందా...? అయితే రండి
17th years ANNIVERSARY
ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఖాళీలు
◆ కరీంనగర్ జిల్లా : కరీంనగర్ఆర్ సి,కరీంనగర్ క్రైమ్,కరీంనగర్ టౌన్, తిమ్మాపూర్,మానకొండూర్, వీణవంక,హుజూరాబాద్ టౌన్,చొప్పదండి,గంగాధర,రామడుగు.
◆ పెద్దపల్లి జిల్లా : పెద్దపల్లి క్రైమ్,పెద్దపల్లి టౌన్,జూలపల్లి,ఎలిగేడు,ఓదెల,కమాన్‌పూర్,పాలకుర్తి,అంతర్గం, 8 ఇన్‌క్లైన్ కాలనీ.
◆ జగిత్యాల జిల్లా : ఇబ్రహీంపట్నం,మేడిపల్లి,పెగడపల్లి,మల్యాల,ధర్మపురి ఆర్ సి.
◆ సిరిసిల్ల జిల్లా : సిరిసిల్ల ఆర్ సి,తంగల్‌పల్లి,ముస్తాబాద్,ఎల్లారెడ్డిపేట్,వీరన్నపల్లి చందుర్తి,బోయినపల్లి.
సంప్రదించగలరు : 90005 05038 రఫీ - బ్యూరో ఇంచార్జ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా

# సిరిసిల్లకు కేటీఆర్ చేసిందేమీ లేదు

మొదటిపేజీ తరువాయి..

వాఖ్యలపై కెకె మండిపడ్డారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ 15 ఏళ్లలో సిరిసిల్ల నియోజకవర్గ ఏమ్మెల్యేగా, మంత్రిగా, షాడో ముఖ్యమంత్రిగా వ్యవహరించిన కేటిఆర్ నియోజకవర్గ ఇరిగేషన్ విభాగంలో చేసిందంత స్వలాభం కోసమేనన్నారు. లక్షల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించి, దానికి అనుసంధానంగా ప్యాకేజ్ నెం:09(మల్కపేట రిజర్వాయర్ ),10 (అనంతగిరి రిజర్వాయర్ ),11(రంగనాయక సాగర్ ),12(మల్లన్న సాగర్ ) ద్వారా రిజర్వాయర్ లు నిర్మించి, వాటి నుండి సిరిసిల్లా నియోజకవర్గాన్ని కాళేశ్వరం జలాలతో తడిపి సిరిసిల్లా నియోజకవర్గాన్ని ఎల్లప్పుడు పచ్చగా ఉంచుతామని ప్రగల్బాలు పలికి కేవలం,నియోజకవర్గంలోని లోయర్ మానేర్ పరివాహిక ప్రాంతాలలోని అనంతగిరి రిజర్వాయర్ ,రంగనాయకసాగర్ లను నింపి సిద్దిపేట ప్రాంతాలకు నీళ్ళు మల్లించుకుపోయారే తప్ప , రంగనాయక సాగర్ నుండి ముస్తాబాద్ ,తంగళ్ళపల్లి మండలాలకు ,మల్లన్న సాగర్ నుండి గంభీరావు పేట మండల ప్రాంతాలకు నీరు అందించలేదని విమర్శించారు. ప్రాజెక్ట్ ల పేరు చెప్పి ప్రజలను నమ్మించి కేటిఆర్ చేసింది ఇదేనన్నారు. నేటివరకు మల్లన్న సాగర్ రిజర్వాయర్ కు అనుసంధానమైన కాల్వలకు భూమి సేకరణ జరగలేదని,కాల్వలు నిర్మించలేదని దుయ్యబట్టారు. ఇంకా ఈ రిజర్వాయర్ల పూర్తి స్థాయి నిర్మాణానికి155.14 కోట్ల బడ్జెట్ అవసరముంటే 15 ఏళ్ళలో కేటిఆర్ ఎం చేశాడని ప్రశ్నించారు. ఇన్నేళ్ళలో నియోజకవర్గ నుండి అభివృద్ధి పేరిట ఇసుక, నీళ్ళు, తరలించుకొని ఖజనాలు నింపుకున్నారని ధ్వజమెత్తారు. నేటికి ముస్తాబాద్, తంగళ్ళపల్లి, గంభీరావు పేట మండలాలోని భూములు నీళ్ళకై అరులు చాస్తున్నాయని ,ఆయా ప్రాంతాలకు రైతులకు కేటిఆర్ చేసింది ఇదేనా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేటిఆర్ గొప్పలు కొట్టడం మానుకోవాలని, ఆయన వెంట ఉండే అనుచరులు, చెంచాలు ఉకదంపుడు ఉపన్యాసాలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాశ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజ్, మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత, పట్టణ అధ్యక్షురాలు వెల్మల స్వరూప, పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు గోలి వెంకటరమణ, యెల్లే లక్ష్మినారాయణ,యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం

కరీంనగర్, ఫిబ్రవరి 18, (ప్రజాజ్యోతి): కరీంనగర్ పట్టణంలోని మార్కెట్ రహదారి వద్ద కొలువైన శ్రీ లక్ష్మి పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆలయ ఈఓ ఆలయ ధర్మకర్త మండలి చైర్మన్ చకిలం శ్రీనివాస్ పాల్గొని, వేద పురోహితుల మంత్రోచ్చారణల మధ్య, మంగళ వాయిద్యాలతో కళ్యాణ దాన కార్యక్రమం నిర్వహించారు. వేలాదిమంది భక్తులు, లక్ష్మీ నారాయణ ధ్యానంతో, గోవింద నామ స్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి, వేద పండితులు కళ్యాణం యొక్క విశిష్టతను భక్తులకు వివరించారు.

## ఆటో డ్రైవర్ల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

మొదటిపేజీ తరువాయి..

హాజరై గోదావరిఖనిలో ఆటో బతుకుల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆటో కార్మికుల సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకోసం ప్రభుత్వం సంవత్సరానికి రూ.12వేల ఆర్థిక సాహాయం అందిస్తామని ఇదివరకే ప్రకటించామని గుర్తు చేశారు. ఈ విషయం పై కొందరు రాజకీయం చేస్తున్నారని, వారి కుట్రాలను ఆటో కార్మికులు గమనిస్తున్నారన్నారు. మున్సిపల్ ఏరియా ఆటో యూనియన్ అధికార ప్రతినిధి మాదాసు మని ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏసిపి రమేష్ ,చిత్ర హీరో మంద రవికుమార్, మహంకాళి స్వామి, సిఐ లు ప్రమోదరావు, ప్రసాద్ రావు, ఎస్.కె చోటు వర్కింగ్ ప్రెసిడెంట్, మడిపల్లి మల్లేష్, కనుకుంట్ల నారాయణ, బొంతల రాజేష్, కండే కృష్ణ, కాంపల్లి స్వామి, ముస్తఫా, దీటి బాలరాజ్, గట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతర బస్సు షెల్టర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



గోదావరిఖని, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి) గోదావరిఖని బస్టాండ్ లో మేడారం జాతరకు వెళ్లే భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సు షెల్టర్ ను ఏర్పాటు చేసింది. ఆదివారం స్థానిక బస్టాండ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హాజరై ప్రత్యేక బస్సు షెల్టర్ తో పాటు లహరి బస్సులను డిపో మేనేజర్ నాగభూషణం తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ కుంభమేళా మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లే భక్తులకు గోదావరిఖని లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని తెలిపారు. అనంతరం నూతన బస్సును ఎమ్మెల్యే స్వయంగా డ్రైవింగ్ చేసుకుంటూ గోదావరి నది వంతెన వద్ద జరిగే సమ్మక్క జాతర ప్రాంగణం వరకు నడుపుకుంటూ వెళ్లారు. అనంతరం అక్కడ జరిగే అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పర్యవేక్షించారు. జాతర సమీపిస్తున్న తరుణంలో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కండక్టర్లు, పోలీస్ ఉన్నతాధికారులు, పోలీస్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు,నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ కులగణనతో రాష్ట్రంలో బీసీలకు రాజ్యాధికారం

మొదటిపేజీ తరువాయి..

ప్రెస్ క్లబ్ లో మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ బీసీ నేత బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీల బీసీ కులగలనా చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం పక్షాన అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడం గొప్ప విషయం అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో బీసీ కులగన చేపడతామని హామీ ఇచ్చి, నెరవేర్చిందన్నారు. గతంలో బీసీ కులగణన చేపట్టకపోవడం పట్ల స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. భవిష్యత్తులో బీసీలకు అన్యాయం జరగద్దంటే సామాజిక న్యాయం జరగాలంటే బీసీ కులగణన జరిగి తీరాల్సిందేనని, కులగణన అనంతరమే స్థానిక సంస్థ ఎన్నికల నిర్వహించాలని, 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు స్థానిక సంస్థలలో అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అగ్రవర్ణమైన కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ బీసీ కులగణన జపం చేస్తా ఉంటే బీసీ అని చెప్పుకునే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బీసీ కులాలను పూసేత్తలేదన్నారు. బీసీ ప్రధాన మంత్రిగా 10 సంవత్సరాలుగా కొనసాగినప్పటికీ ఇంత వరకు ఓబీసీ మంత్రిత్వ శాఖ కేంద్రంలో ఏర్పాటు చేయలేదని అన్నారు. అదేవిధంగా చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించలేదని ఆరోపించారు. ఇప్పటికైనా బీసీలకు విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగంలో జనాభా ప్రతిపాదికన వాటా కల్పించి, బీసీలకు న్యాయం చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి బిజెపి పార్టీకి పర్శ హన్మాండ్లు విజ్ఞప్తి చేశారు. బీసీ కులగణన చేపట్టాలని సాహసోపేతమైన నిర్ణయం తీసుకోవడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఏ పార్టీ అయినా రాజకీయాలకు అతీతంగా బీసీలకు మంచి చేస్తే స్వాగతిస్తామని, కీడు చేస్తే అన్యాయం చేస్తే ఆ పార్టీలను ఎండగడతామని అన్నారు. ప్రస్తుతానికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బీసీలకు అనుకూలమని, తప్పకుండా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోనె ఎల్లప్ప, తడుక కమలాకర్, సామల తిరుపతి, నల్ల శ్రీకాంత్, గాజుల సాగర్, అన్నదాస్ భాను, అల్లే బాలరాజు, మార్గం లక్ష్మణ్, దొంత రవి, బచ్చు ప్రసాద్ ,దువ్వాళా కొండయ్య, చిందం శ్రీధర్ బిట్ల రాఘవులు, వెంగళ ప్రమోద్, ఇల్లంతకుంట తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కుల గణనతో అట్టడుగు వర్గాలకు న్యాయం

### ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు న్యాతరి శ్యాంసుందర్



సుల్తానాబాద్ ఫిబ్రవరి 18( ప్రజా జ్యోతి) కుల గణనకు శాసనసభ తీర్మానం చేయడం సీఎం రేవంత్ రెడ్డి సాహసోపేత నిర్ణయమని కుల గణనతో అట్టడుగు వర్గాలకు న్యాయం జరుగుతుందని శ్యాంసుందర్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు గతంలో బీ ఆర్ఎస్ ప్రభుత్వం కుల గణన చేయాలని అన్ని కుల సంఘాలు ఆందోళన చేసిన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టించుకోకపోవడం ఆ పార్టీ పతనానికి నాంది అని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎన్నో గొప్ప నిర్ణయాలు తీసుకుంటూ తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతున్నారని అందులో కులగనన చేయడం అతిపెద్ద నిర్ణయం అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల పేదల పార్టీ అని కుల గణన తో తేలిపోతుందని అన్నారు కుల గణన ఇంటింటి సర్వేకు పూనుకోవడంతో అన్ని వర్గాలకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలగున్యాయం చేకూర్చుతోందని న్యాతరి శ్యాంసుందర్ తెలిపారు తద్వారా ఎస్సీ బీసీ ఎస్టీ మైనార్టీ వర్గాలకు అన్ని రంగాల్లో న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు

## పోచమ్మకు డాక్టర్ ఆనంద రెడ్డి కుటుంబ సభ్యుల బోనాలు







వేములవాడ, ఫిబ్రవరి 18, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణంలో ఆదివారం డాక్టర్ ఆనంద రెడ్డి కుమారుడు రాజశేఖర్ రెడ్డి వివాహం ఇటీవల జరిగింది. వివాహ వేడుకల్లో భాగంగా ఆదివారం డాక్టర్ ఆనంద రెడ్డి కుటుంబ సభ్యులు పోచమ్మ అమ్మవారికి డప్పుచప్పుళ్ల మధ్య బోనాలు సమర్పించారు. ఈ బోనాల వేడుకలో ప్రజా ప్రతినిధులు, వైద్యాధికారులు, ప్రముఖ వ్యాపారవేత్తలు, మున్సిపల్ కౌన్సిలర్లు, పాత్రికేయులు, పెద్ద ఎత్తున పాల్గొని చిందులు వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, కౌన్సిలర్లు అన్నారం ఉమా శ్రీనివాస్, గోలి మహేష్, విజయ్, పాత్రికేయులు, వైద్యాధికారులు ఆర్ఎంపీలు, పీఎంపీలు, ప్రజలు పాల్గొన్నారు

## బీసీ కులగణన తీర్మానం బీసీలకు ఒక వరం

### బీసీ విద్యార్థి జిల్లా ఉపాధ్యక్షుడు జెట్టి నరేందర్



మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 18 ( ప్రజా జ్యోతి) : బీసీ కుల గణన తీర్మానం అసెంబ్లీలో ఆమోదం తెలపడం అది బీసీలకు ఒక వరమని బీసీ విద్యార్థి జిల్లా ఉపాధ్యక్షుడు జెట్టి నరేందర్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని కులగణన తీర్మానం బీసీలకు ఒక వారం గా మారుతుందని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ప్రజల వాస్తవ పరిస్థితులను, వివరాలను శాస్త్రీయంగా స్వీకరించేందుకు సామాజిక ఆర్థిక కులగణ ను ప్రవేశపెట్టిన తీర్మానాన్ని శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించడం చారిత్రికమైన నిర్ణయం అని అన్నారు. కులగణన లెక్కలు రాగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లు 22 %శాతం నుంచి 42% శాతానికి పెంచాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం బిల్లుకు ఆమోదం తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ అలాగే కల్వకుంట్ల సుజిత్ రావు కొమిరెడ్డి కరంచంద్ లకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెట్టి ప్రదీప్, ఈశ్వర్, శ్రీ వర్ధన్, తేజ , ఇతర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగం సాధించిన రుద్రంగి యువకుడు



రుద్రంగి ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి): ప్రభుత్వ ఉద్యోగం చాలా మంది కల.ఉద్యోగ సాధన కోసం చాల కష్టపడతారు.పగలు రాత్రి తేడా లేకండా గంటలు గంటలు పుస్తకాలతో కుస్తీ పడతారు. అయితే ఎంత కష్టపడి చదివినా.. సక్సెస్ అయ్యేది మాత్రం చాలా తక్కువ మందే. ఈ రోజుల్లో ఉన్న కాంపిటీషన్‌కు ఉద్యోగం రావటమంటే మాటలు కాదు. అలాంటి ఓ యువకదు తన ప్రభుత్వ ఉద్యోగ కలను నిజం చేసుకున్నాడు.. వివరాల్లోకి వెళితే రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రానికి చెందిన లింగంపల్లి రవి అనే యువకుడు బీపీఈడీ పూర్తి చేసి ప్రైవేటు పాఠశాలలో పిటీగా పనిచేస్తూ పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్నాడు..కాగా తెలంగాణ ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన గురుకుల టీచరు పోటీ పరీక్షల్లో పీడీ గా ప్రభుత్వ ఉద్యోగం సాధించి హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో గురువారం జరిగిన కార్యక్రమంలో నియామక పత్రాన్ని అందుకున్నాడు..నిరుపేద కుటుంబానికి చెందిన లింగంపల్లి రవి ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల కుటుంబ సభ్యులు,బంధు మిత్రులు,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



## మంథని నుంచి మేడారం జాతరకు 177 ఆర్టీసి బస్సులు

**ఆర్టీసీ నీ ఆదరించండి: డిఎం రాజశేఖర్**

మంథని, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) మంథని నుంచి 177 బస్సులు మేడారం జాతరకు నడిపిస్తున్నట్లు మంథని ఆర్టీసీ డిపో మేనేజర్ రాజశేఖర్ తెలిపారు.మంథని నుంచి మేడారం వెళ్లే భక్తులకు మంథని బస్ స్టేషన్ ఆవరణలో అన్ని సౌకర్యాలు కల్పించామని అన్నారు. భక్తులకు త్రాగునీటి సౌకర్యం, టెంట్లు, అన్న ప్రసాదం, క్యూలైన్లు ఏర్పాటు చేశామని తెలిపారు. మేడారం వెళ్లే మహిళలకు ఉచిత ప్రయాణ వసతి కల్పించామని అన్నారు. పురుషులకు రూ. 320,మగ పిల్లలకు రూ. 180 టికెట్ చార్జీలు ఉంటాయని తెలిపారు. ఆర్టీసీ బస్సులో సురక్షిత ప్రయాణం చేస్తూ ఆర్టీసీ ని ఆదరించాలని ప్రయాణికులను భక్తులను డిపో మేనేజర్ ఏ. రాజశేఖర్ కోరారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన దుర్గం నగేష్



జ్యోతినగర్ , (ప్రజా జ్యోతి),, ఫిబ్రవరి 18: రామగుండం కార్పొరేషన్ మూడవ డివిజన్ న్యూ పోరటపల్లికి చెందిన సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ కమిటీ సభ్యుడు చీమల ఆనంద్ సహోదరుడు చీమల వినయ్ కుమార్– రవళిలకు ఆదివారం జరిగిన వివాహ మహోత్సవానికి సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన దంపతులకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ – రామాబాయి దంపతుల చిత్రపటాన్ని బహుకరించారు. దంపతులిద్దరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, పిల్లాపాపాలతో, సుఖ సంతోషాలతో పది కాలాలపాటు చల్లగా వర్ధిల్లుతూ ఆదర్శ వంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఆయనతో పాటు సమతా సైనిక దళ్ పెద్దపల్లి జిల్లా నాయకులు దుర్గం విశ్వనాథ్ చీమల ఆనంద్, సునీత తదితరులు ఉన్నారు.

## వాణినగర్ పద్మశాలి సేవ సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి): జగిత్యాల పట్ట ణంలోని వాణినగర్ లో పద్మశాలి సేవా సమితి అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కరీంనగర్ రెనే హాస్పిటల్ ప్రముఖ వైద్య నిపునులచే ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు చేశారు. బిపి షుగర్, ఈసీజీ వైద్య పరీక్షలుతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పద్మశాలి సేవా సమితి అధ్యక్షుడు కొక్కుల ప్రభాకర్, ఉపాధ్యక్షుడు సిహెచ్ నరేందర్, ప్రధాన కార్యదర్శి వాసం రఘుకుమార్, సహాయ కార్యదర్శి కట్కం రవీందర్, కోశాధికారి జుంజురి శ్రీహరి, డైరెక్టర్ కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పద్మశాలి సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన రేనే హాస్పిటల్ డాక్టర్లకు పద్మశాలి కార్యకర్తలకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఉచిత వైద్య శిబిరానికి పెద్ద ఎత్తున ప్రజలు రావడంతో సంతొషం వక్తం చేశారు. ప్రజలకు ఉపయోగపడే మరిన్ని మంచి కార్య క్రమాలు సేవా సమితి తరుపున చేస్తామని తెలియజేశారు. అందుబాటులో ఉచిత వైద్యశిబిరం నిర్వహించడం పట్ల వాణి నగర్ కాలనీ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. పద్మశాలి సేవ సమితికి కృతజ్ఞతలు తెలిపారు.

# సమ్మక్క సారలమ్మ జాతరకు ఇసుక లారీలతో పొంచి ఉన్న ప్రమాదం

**కరీంనగర్- మంథని- కాటారం మధ్య ఇసుక లారీలతో ఇబ్బందులు**



మంథని, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) మేడారం వనదేవ తల జన జాతరకు ప్రధాన రహదారిపై జాతరకు పోతున్న భక్తులు ఇసుక లారీలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జాతర ముగిసే వరకు ఇసుక లారీలను బందు చేయాలనే అభిప్రాయాలు ప్రజల నుంచి వ్యక్తమ వుతున్నాయి.అధికారులు తగు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.ఆసియా ఖండంలోనే రెండో అతి పెద్ద గిరిజన జాతరగా కొలుస్తున్న సమ్మక్క సారలమ్మ జాతర ప్రఖ్యాతి గాంచింది.జాతర మార్గంలో వచ్చిపోయే భక్తులు ప్రధాన రహదారుల పై ఇసుక లారీలతో ప్రమాదం పొంచి ఉంది.కరీంనగర్– మంథని– కాటారం ప్రధాన రహదారి పై అధిక సంఖ్యలో భక్తులు ప్రైవేటు వాహనాలలో, ఆర్టీసీ బస్సులలో, సొంత వాహ నాలలో కుటుంబ సభ్యులతో కలిసి సమ్మక్క– సారలమ్మ జాతరకు ఇప్పటికే వెళ్లి వస్తున్నారు. ఇసుక లారీల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక లారీలు ప్రధాన రహదారిపై వందల సంఖ్యలో రావడంతో కరీంనగర్ మీదుగా మంథని నుండి కాటారం వరకు అటు మహారాష్ట్ర నుండి కాగజ్ నగర్, బెల్లంపల్లి, మందమర్రి, మంచిర్యాల్ నుండి మంథని కి వచ్చి కాటారం నుంచే మేడారం జాతరకు పోవాలి. ఇలా వందల కిలోమీటర్ల దూరం నుంచి ప్రైవేట్ వాహనంలో ప్రయాణిస్తున్న భక్తులు కాటారం మంథని కరీంనగర్ ప్రధాన రహదారిపై ప్రతి రోజు పగలు రాత్రి తేడా లేకుండా వందల సంఖ్యలో ఇసుక లారీలు రోడ్డుపై ప్రయాణిస్తుండడంతో జాతరకు పోయే భక్తులు ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని ప్రయాణం చేస్తున్నామని అంటున్నారు. లారీలు నడిపే డ్రైవర్లు మద్యం మత్తులో, నిద్ర మత్తులో డ్రైవింగ్ చేస్తు న్నారని అంటున్నారు. దీంతో రోడ్డుపై జాతరకు పోతున్న ప్రైవేటు వాహనాల సంఖ్య ఆర్టిసి బస్సుల సంఖ్య పెరిగిం దని, ఏదైనా ప్రమాద ఘటన జరగక ముందే జాతర ముగిసే వరకు ఇసుక లారీలను బందు చేయాలని భక్తులు, ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# రాచపల్లి లో ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ నియోజ కవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్**





జమ్మికుంట, ఫిబ్రవరి18( ప్రజా జ్యోతి) : గ్రామీణ ప్రాంతాల్లో వ్యయప్రయసాలకు ఓర్చి ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.. ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం జమ్మికుంట పట్టణానికి చెందిన సంజీవని మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ హాజరయ్యి శిబిరాన్ని ప్రారం భించారు..ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి,ఈ మెగా వైద్య శిబిరంలో డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి రోగులకు అవసరమైన మందులు అందించిన ఆసుపత్రి వైద్యులను ఆయన అభినందిం చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా రాష్ట్ర ప్రజలం దరికీ మెరుగైన వైద్యం అందించుటకు ఆరోగ్యశ్రీ ని 5లక్షల నుండి 10లక్షల వరకు పెంచడం జరిగిందని అన్నారు.. భవిష్యత్తులో మరింత మెరుగైన వైద్యాన్ని అందించడం చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన దొంతుల రాజేశం, మడిపల్లి సంతోష్ మడిపల్లి కుమార్ మాచర్ల నాగరాజు లను అభినందించారు. ఈ శిబిరంలో సుమారు 300 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపించేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కిషోర్ కుమార్, ముషం సురేష్, ఉడుగుల సురేష్, ముశం ప్రణీత, ఉడుగుల అనిత, ఆస్పత్రి మేనేజర్ కిరణ్, సిబ్బంది, గ్రామశాఖ మల్లేష్, మండల అధ్యక్షులు ఇంగిలి రామారావు,మాజీ జడ్పిటిసి అరుకాల వేరేశలింగం, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గుడెపు సారంగపాణి, హైద రాబాదు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు సలీం,జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్, వంగ రామకృష్ణ, సతీష్ రెడ్డి, శ్రీనివాస్, సజ్జు, నాగరాజు, ఎన్ ఎస్ యు ఐ ఇల్లందకుంట మండల అధ్యక్షులు అన్వేష్, రవీందర్, అన్నం ప్రవీణ్,పర్లపల్లి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు హైదరాబాద్ లో సన్మానం



మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 18( ప్రజాజ్యోతి) : మహతీ సాహితీ సంగమము ఆధ్వర్యంలో తెలంగాణా రాష్టం హైదరాబాద్ లో రవీంద్ర భారతి లో మాతృ భాష– మనుగడ కవి సమ్మేళనం లో భాగంగా ఆదివారం నిర్వ హించిన జగిత్యాల జిల్లా మెట్ పల్లి కీ చెందిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గవర్నమెంట్ హిందీ ఉపాధ్యాయులు, అల్లకట్టు సత్యనారాయణ ను ఘనంగా సన్మానించారు. జగిత్యాల జిల్లాఅధ్యక్షులు రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ టీ. ఎస్,శ్రీ రామ చంద్ర మిషన్ హార్ట్ ఫుల్ నెస్ సంస్థ –హార్ట్ ఫుల్ టీచర్ గ్రహీత,అంతర్జాతీయ హిందీ గౌరవ సమ్మాన్ పురస్కార గ్రహీత, గురు సమ్మాన్ అవార్డు గ్రహీత, కబీర్ సమ్మాన్ అవార్డు గ్రహీత, ఎర్త్ ప్రొటెక్షన్ అవార్డు గ్రహీత, సోషల్ ప్రైడ్ అవార్డు గ్రహీత, గురు రత్న సమ్మాన్ గ్రహీత, అంతర్ రాష్ట్రీయ్ యోగ గౌరవ సమ్మాన్ గ్రహీత అఖిల భారతీయ్ కావ్య శిరోమణి సమ్మాన్ గ్రహీత, ముంశీ ప్రేమ్ చంద్ సాహిత్య రత్న సమ్మాన్ గ్రహీత, అల్లకట్టు సత్యనారాయణ కు మాతృ భాష మనుగడ కవి సమ్మేళనం లో తెలంగాణా రాష్ట్రము జగిత్యాల జిల్లా నుండి పాల్గొన్న సందర్భంగా హైదరాబాద్ లో రవీంద్ర భారతీ లో సన్మానంతో పాటు జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు ఉపాధ్యాయులు, మిత్రులు అభినందనలు తెలియ జేశారు.

# మండల, గ్రామ విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



ఇల్లంతకుంట ఫిబ్రవరి 18 ( ప్రజా జ్యోతి )మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో విశ్వబ్రాహ్మణ మండల మనుమయ సంఘం అధ్యక్ష, కార్యదర్శి కార్యవర్గాన్ని ఆదివారం రోజున ఎన్నుకున్నారు .మండల అధ్యక్షులుగా దేశరాజు తిరుపతి,ఉపాధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్, కోడిముంజ రవి, ప్రధాన కార్యదర్శిలుగా కోడిముంజ తిరుపతి, కోశా ధికారిలుగా తిప్పారపు సురేష్ కుమార్, సహాయక కార్య దర్శిలుగా కొత్తపల్లి విఠల్, సలహాదారులుగా తిప్పారపు హన్మండ్లు, మొగోలుజు వెంకట చారి లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇల్లంతకుంట గ్రామ విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం అధ్యక్ష, కార్యదర్శి కార్యవర్గాన్ని నియమించారు. పట్టణశాఖ అధ్యక్షులుగా తిప్పారపు స్వామి, ఉపాధ్యక్షులుగా తిప్పారపు నాగరాజు, లంకోజు చంద్రం, ప్రధానకార్యదర్శిలుగా నాగసముద్రాల రాజు, కోశాధికారిలుగా రాంపెల్లి రమేష్, సహాయక కార్యదర్శిలుగా తిప్పారపు సతీష్, ముఖ్య సలహాదారులుగా నాగసముద్రాల నర్సింహ చారి, తిప్పారపు శ్రీనివాస్ లు ఏకగ్రీ వంగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ముందుకు తీసుకెళ్తారని, తమ ఎన్నికకు సహకరించిన కుల బాంధవులందరికీ కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు తిప్పారపు సంతోష్, వెలిచాల రాజేశం, చందనం చంద్రమౌళి, తిప్పారపు రాజేశేఖర్, వెలిచాల కిషన్, తిప్పారపు శ్రీనివాస్, అన్నాజీ బ్రహ్మయ్య, తిప్పారపు రవి, తిప్పారపు రాజమౌళి, కొత్తపల్లి లక్ష్మీనారాయణ, తిప్పారపు సత్యనారాయణ, కోడిముంజ శ్రీనివాస్, నాగసముద్రాల సంతోష్, కోడిముంజ లక్ష్మన్, తిప్పారపు వంశీ, నాగసముద్రాల బాలకృష్ణ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల హక్కుల కోసం కాంగ్రెస్ పోరాటం

**కుల గణన చరిత్రాత్మక నిర్ణయం ఆరు గ్యారంటీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది**
**ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**





జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి): జగిత్యాల జిల్లా కేంద్రంలోని అన్నపూర్ణ థియేటర్ లో ఆదివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అధ్యక్షతనలో నిర్వహించిన మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. మున్నురు కాపు నాయకులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జగిత్యాల పట్టణంలోని ఏర్పాటు చేసిన బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాటం చేసేది కేవలం కాంగ్రెసు పార్టీ మాత్రమేనని రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్నలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. నాలుగు దశాబ్దాలుగా ప్రజా సేవ చేస్తున్న జీవన్ రెడ్డికి మున్నూరు కాపులు తోడుగా నిలువాలని పిలుపునిచ్చారు. జీవన్ రెడ్డి నిజాయితీకి ఓటువేసి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అందరు సమష్టిగా పనిచేసి జీవన్ రెడ్డిని పార్లమెంట్ కు పంపిస్తామని ఉద్ఘాటించారు. అన్ని వర్గాల ప్రజల మధ్యవుంటు ప్రజాసేవ చేస్తున్న జీవన్ రెడ్డి నిరాడంబరత అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. నిరుపేదల సంక్షేమ పథకాల అమలు కోసం కాంగ్రెస్ పార్టీ మాత్రమే పని చేస్తుందని ఆది శ్రీనివాస్ స్పష్టంచేశారు. ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు చర్యలు చేపట్టామని ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉచిత విద్య సహాయం 10 లక్షలు అమలు చేస్తున్నామని త్వరలో మరో రెండు గ్యారంటీలైన 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 500 సిలిండర్ అమలు చేయబోతున్నామని తెలిపారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో నిజామాబాద్ ఎంపీగా జీవన్ రెడ్డినీ 50 వేల మెజారిటీతో గెలిపించుకోవాలని ఆది శ్రీనివాస్ కోరారు. కుల గణన చేయడం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని బలహీన వర్గాల హక్కుల కోసం పోరాటం చేస్తున్నది కాంగ్రెస్ పార్టీ మాత్రమెనని స్థానిక సంస్థల్లో బలహీన వర్గాలకు కేటాయించిన రిజర్వేషన్ అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో మార్పులు తీసుకువచ్చారన్నారు. బలహీన వర్గాల హక్కుల రక్షణ కోసం కులగణన చేపడుతామని ఎన్నికల్లో చెప్పిన విధంగా కుల గణన చేపట్టామని ఎమ్మెల్సీ వివరించారు. బలహీన వర్గాల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్ కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం, తాటిపర్తి విజయలక్ష్మి, రాచకొండ శ్రీరాములు, హరిఅశోక్ కుమార్, చిట్ల అంజన్న, పుప్పాల అశోక్, పుప్పాల గంగాధర్, చిట్ల రవీందర్ ఒద్నల రాజశేఖర్, మున్నూరు కాపు సంగం నాయకులు పాల్గొన్నారు.

# ఆదివాసి సంస్కృతిక సాంప్రదాయాలు కాపాడుకోవాలి

**ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా సంస్కృతి సారధి కొమ్ము రవికుమార్**



మల్లాపూర్ ఫిబ్రవరి18,ప్రజాజ్యోతి: ఆదివాసి సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా సాంస్కృతి సారధి కొమ్ము రవికుమార్ పేర్కొన్నారు.ఈ మేరకు మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో గత ఐదు రోజులుగా ఆదివాసీ నాయకపోడు సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే భీమన్న పండుగ జాతర కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సాంస్కృతి సారధి కొమ్ము రవికుమార్ పాల్గొని మాట్లాడరు.. ఆదివాసీ నాయకకపోడ్ లా చరిత్ర పురాతనమైనదని,ఐదు రోజులు భీమన్న పండుగను ఘనంగా నిర్వహించుకుంటారని తెలిపారు.దానిలో భాగంగా గుట్ట నుండి భీమన్నా గజాలు తీసుకుని వచ్చి రెండు రోజులు ఆరెత్తి ఆ తర్వాత గంగా స్నానానికి తీసుకెళ్లి మళ్లీ గుట్ట వద్ద ఉన్నటువంటి గుడికి భీమన్న గజాలను తీసుకొని వచ్చి పూజలు చేసి,బండారి వాసంతం చేసి{హిడింబ మాత తో పెళ్లి}అగ్నిగుండంలో కోడి పిల్లను వదిలి,భీమన దేవుడు పోచమ్మ దేవుడు లాంటి దేవుళ్లకు నైవేద్యం సమర్పించి, కాపలా దేవుడికి యాటమేకలు కోసి మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా శనివారం రోజు భీమన్నా దీక్ష సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.గత రెండు సంవత్సరాలుగా భీమన దీక్షలు తీసుకున్నందుకు చాలా సంతోషమని,ఈ సంవత్సరం కూడా ఈ ఫిబ్రవరి మాసంలో 13 తారీకు నుండి భీమన్న దీక్షలు ప్రారంభమయ్యాయని,రాష్ట్రవ్యాప్తంగా ఈ దీక్షలు చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం గ్రామ అధ్యక్షుడు రాకేష్,జిల్లా అధ్యక్షుడు సంజీవ్ ఆధ్వర్యంలో జరిగింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కళాబృందం,శివ పూజారులు,తప్పెట్లు పిల్లనా గోవితో ఘనంగా భీమన్నా కళ్యాణం చేశారు.ఈ భీమన్న జాతర ఆదివారంతో సంపూర్ణంగా ముగుస్తుందని జిల్లా నాయకులు సంజీవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యోగ నాయకులు గురుదు సునీల్ కుమార్,నిర్మల్ జిల్లా నాయకులు నగర్ రాజు,అడిగం ప్రభాకర్,ఉపాధ్యాయులు రాజు, మల్లన్న,పూజారి మంద రాజు పాల్గొన్నారు.

# అమాలి కార్మికులకే వడ్ల కొనుగోలు కేంద్రాల్లో పని కల్పించాలి

**జిల్లా సీఐటీయూ డిమాండ్**

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 18, (ప్రజాజ్యోతి): బోయినిపల్లి మండలం నిలోజపల్లి గ్రామములో పత్రిక సమావేశం సందర్భంగా అమాలి కార్మికులతో ఆదివారం జిల్లా సిఐటియూ సమావేశం నిర్వహించారు. స్థానికంగా ఉన్న గ్రామాల అమాలి కార్మికులకు వడ్ల కొనుగోలు కేంద్రాలలో స్థానిక అమాలికే ప్రాధాన్యత ఇవ్వాలని, అలాగే అమాలి వెల్ఫర్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, వడ్ల కొనుగోలు కేంద్రాల్లో కార్మికులకు ఇబ్బంది కలగకుండా వసతులు కల్పించాలని, గత ప్రభుత్వం హమాలీ కార్మికుల పట్ల సొసైటీ సంఘాలు, డ్వాక్రా సంఘాలు, ఐకెపి సెంటర్ల నిర్వాహకులు గ్రామాల్లో పాలకులతో కుమ్మక్కై బీహార్ కార్మికులను తెప్పించుకొని తక్కువ ధరతో, వారి కమీషన్ల కక్కుర్తికై స్థానిక అమలు కార్మికులకు తీవ్ర అన్యాయం చేసి ఉపాధి కోల్పోయే విధంగా ఈ ప్రభుత్వం వ్యవహరించింది కాబట్టి, నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో అమాలి కార్మికులకు అన్యాయం జరగకుండా, స్థానిక గ్రామాల అమాలి కార్మికులకే మొట్టమొదట ప్రాధాన్యత ఇచ్చి వారికి ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎందుకంటే నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడానికి కూడా ఈ రాష్ట్రంలో పనిచేస్తున్న కార్మిక వర్గాల ప్రాధాన్యత ఎంతో ఉందన్నారు. ఆ దిశగా కార్మిక వర్గాల పట్ల చిత్తశుద్ధితో ఆలోచించి, స్థానిక అమాలి కార్మికులకు వడ్ల కొనుగోలు కేంద్రాలలో, ఉపాధి దెబ్బతీయకుండా ఇప్పటినుంచి అధికారులకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. బీహార్ కార్మికులకు అడ్డుకట్ట వేసి, స్థానిక అమలు కార్మికులకే ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీఐటీయూ కమిటీ సభ్యుడు,గురజాల శ్రీధర్,అమాలి సంఘం అధ్యక్షులు సింగిరెడ్డి శంకర్, అనుమల రవి, ఆవుల రాములు, పెంతల రాజమల్లు, పెంతలు మల్లయ్య, డి వెంకట్ రెడ్డి, ఎర్ర నాంపల్లి, కొనుకటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





## అయోధ్యకు బయలుదేరిన విశ్వవిందు పరిషత్ నాయకులు

మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 18 ( ప్రజాజ్యోతి) : మెట్ పల్లి పట్టణం నుండి ఆదివారం విశ్వహిందూ పరిషత్ నాయకులు సికింద్రాబాద్ నుండి అయోధ్య స్పెషల్ ట్రైన్ ఆస్తా ఎక్స్ప్రెస్ లో అయోధ్య పట్టణానికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వి హెచ్ పి ఉపాధ్యక్షులు పొహర్ తుకారాం, వి హెచ్ పి ప్రఖండ కార్యదర్శి మట్టి భాస్కర్, విహెచ్ పి నగర కార్యదర్శి వేములవాడ రాజశేఖర్ , వీరపట్నము, అధ్యక్షులు పసునూరి మారుతి లు తరలి వెళ్లారు.



## కనీ వినీ ఎరుగని రీతిలో వెల్లుల్లీ ధరలు

మంథని, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి) నిత్యావసర వస్తువుల్లో ఒకటైన వెల్లుల్లి ధరలు కనివిని ఎరుగని రీతిలో భగ్గుమంటున్నాయి. బహిరంగ మార్కెట్లో వెల్లుల్లి ధర కిలో రూ. 500 పలుకుతున్నది.రుచికి, ఆరోగ్యానికి వంటల్లో,మాంసాహారంలో విరివిగా వాడే వెల్లుల్లి ఒక్కసారిగా ఘాటెక్కింది. ఫిబ్రవరి నెలలో సమ్మక్కల మొక్కులు యాటలతో మొక్కుతుండడం, పెళ్లిళ్లు తోడవడంతో విందులు, వినోదాల్లో వెల్లుల్లి కొనాలంటే సామాన్యులు జంకుతున్నారు. ఆకాశాన్నింటిన వెల్లుల్లి ధరలు ఇప్పట్లో దిగివచ్చే పరిస్థితులు కనిపించడం లేదు. వెల్లుల్లిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఏ, బి అనేక వ్యాధులకు నివారిణిగా పనిచేస్తుంది. శరీరం నుండి విషాన్ని తొలగించడంలో కూడా సహాయపడుతుంది. వెల్లుల్లి జీర్ణ సమస్యలకు, రుగ్మతలకు మంచి దివ్య ఔషధంగా పనిచేస్తుంది.

## నూతన ఎస్సై రాంమోహన్ ను కలిసిన వినోద్ సైన్యం




గంభీరావుపేట ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి): గంభీరావుపేట ఎస్సై రాంమోహన్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన వినోద్ సైన్యం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఎగదండి రవి. ఆయన వెంట వినోదన్న సైన్యం నాయకులు అయ్యవారి చిన్న , శనిగరపు కిషన్ , తలారి ప్రేమ్ ఉన్నారు

## నేడు హిందూ వాహిని ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

కొత్తపల్లి , కరీంనగర్ రూరల్ / ఫిబ్రవరి 18,(ప్రజా జ్యోతి ) హిందూ వాహిని జిల్లా సంయోజక్ ప్రముఖ న్యాయవాది బెజ్జంకి శ్రీకాంత్ ఈ విషయంలో హిందు వాహిని జిల్లా సంయోజక్ ప్రముఖ న్యాయవాది బెజ్జంకి శ్రీకాంత్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా శాంతియుతంగా మేము బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నామని చత్రపతి శివాజీ మహారాజ్ దేశంలోనూ ఉన్నటువంటి యువత అందరికీ ఆదర్శప్రాయుడని దేశం పట్ల, ధర్మం పట్ల నిబద్ధత ఉండటంలో చత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తి ప్రదాత అని పేర్కొన్నారు .ఈ కార్యక్రమం సాయంత్రం 5:30 కి బస్టాండ్ వెనుక నుండి ప్రారంభమై మంచిర్యాల్ చౌరస్తా ,టవర్ సర్కిల్, కమాన్ గీత భవన్ సర్కిల్ నుండి పద్మనగర్ శివాజీ విగ్రహం దగ్గర ముగుస్తుంది.కరీంనగర్ వాసులందరూ అత్యధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరుకున్నారు.





## రాజన్నను దర్శించుకున్న సంగారెడ్డి ఎస్పీ

వేములవాడ, ఫిబ్రవరి 18, (ప్రజాజ్యోతి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని ఆదివారం సంగారెడ్డి ఎస్పీ సి రూపేష్ దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో వేదోక్త ఆశీర్వచనం చేశారు. ఆలయ పర్యవేక్షకులు బి తిరుపతిరావు ప్రోటోకాల్ పరిరక్షకులు సిరిగిరి శ్రీరాములు స్వామివారి లడ్డూ ప్రసాదం అందజేశారు. వారి వెంట ఆలయ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ల అశోక్, సీఐ కరుణాకర్ ఎస్ఐ దిలీప్ ఉన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా పౌర సంబంధాల అధికారిగా వంగరి శ్రీధర్



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 18, (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా పౌర సంబంధాల అధికారిగా వంగరి శ్రీధర్ నియామకం అయ్యారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా పౌర సంబంధాల అధికారిగా ఓడిపై విధులు నిర్వహిస్తున్న వంగరి శ్రీధర్ ను రాజన్న సిరిసిల్ల జిల్లా పౌర సంబంధాల అధికారిగా నియమిస్తూ సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ఎం హనుమంతు రావు రాజన్న సిరిసిల్ల జిల్లాకు బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు.

## కులగణన బిల్లు ఆమోదం పొందడం హర్షనీయం



మంథని టౌన్, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్ర శాసన సభలో కుల గణన చేపట్టడం కోసం తీర్మానం చేయడం హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా నాయకులు గోటికార్ కిషన్ జీ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంది చిరకాల స్వప్న మైన BC కులగణనను రాష్ట్ర శాసన సభ ఏకగ్రీవం గా ఆమోదం పొందడం పట్ల రాష్ట్ర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. మేము ఎంతో మాకు అంత అన్న సిద్ధాంతానికి అనుగుణంగా అన్ని కులాలకు వారి వారి సంఖ్యను బట్టి ప్రభుత్వ పలాలు అందడం కులగణనతో సాధ్యమవుతుందని విశ్వసించి కులగణనకు ముందుకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకు అన్ని పక్షాల సహకారాన్ని కూడగట్టిన ఐటీ శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ మంథని బీసీ సెల్ నాయకుల పక్షణ గోటికార్ కిషన్ జీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో కౌన్సిలర్ ఇప్పపూల అజయ్ చేరిక

వేములవాడ, ఫిబ్రవరి 18, (ప్రజాజ్యోతి): వేములవాడ మున్సిపల్ 22వ వార్డు కౌన్సిలర్ ఇప్పపూల అజయ్ కండువా కప్పి ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఇప్పపూల అజయ్ కు ఆది శ్రీనివాస్ కండువా కప్పి, కాంగ్రెస్ లోకి సాదరంగా ఆహ్వానించారు. దీంతో రాబోవు పార్లమెంట్ ఎన్నికల ముందు వేముల వాడ బీఆర్ఎస్ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది.



# ఉపాధి హామీ కార్మికుల జిల్లా స్థాయి సదస్సు

సిరిసిల్ల, ఫిబ్రవరి 18, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల పట్టణం లోని లహరి ఫంక్షన్ హాల్లో ఆదివారం ఉపాధి హామీ కార్మికుల జిల్లా స్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాలా వెంకట్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం బాల మల్లేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, జిల్లా కార్యదర్శి కడారి రాములు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జంగం అంజన్న, ఏఐటిసి నాయకులు అధ్య వేణు, మీసం లక్ష్మణ్, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ధర్మోని లక్ష్మణ్, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ కార్మికులు హాజరయ్యారు. ఈ సందర్బంగా చాలా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం దేశంలో అనుసరిస్తున్నఆర్థిక మతతత్వ విధానాల ఫలితంగా ప్రజల జీవన జీవనాధాయము పడిపోయి పేదల సంఖ్య పెరుగుతున్నదన్నారు. చారిత్రాత్మకమైన రైతాంగ పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వము మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరిస్తూ రైతులకు రాతపూర్వకంగా హామీలు ఇచ్చిందన్నారు. ఈ కాలంలో వాటిని అమలు చేయకపోగా వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు పూనుకున్నదన్నారు. సహకార రంగాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నదని, రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించడం



లేదన్నారు. ఆందోళన సందర్భంగా చనిపోయిన 700 మంది రైతు కుటుంబాలకు పరిహారం ఇవ్వడం లేదని, పోరాట మూలంగా మోడీ మూడు రైతు చట్టాలను ఉపసంహరించుకుంటామని చెప్పి, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మిజోరాం తదితర రాష్ట్రాల్లో ఎన్నికలకు పోయి ప్రజలను రైతులను మోసం చేశాడన్నారు. ఇలాంటి బీజేపీ విధానాలను ప్రజల్లో ఓడించి, బిజెపిని గద్దెదించాల్సినటువంటి అవసరం ఉందన్నారు. ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్ను తగ్గించడం అంటేనే పేదల హక్కులను హరించవేయడం అని, పేదల బతుకులపై దాడి చేయడమే అవుతుందన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఐదు కోట్ల మంది ఉపాధి హామీ కార్మికులు ఉపాధి హామీ చట్టానికి దూరమైయ్యారన్నారు. భవిష్యత్తులో ఉపాధి హామీని కాపాడుకోవడానికి ఉపాధి హామీలో కూలీలతో పనిచేయించాల్సింది పోయి మోడీ ప్రభుత్వం పెద్ద మిషనరీలతో పెద్ద యంత్రాలతో పనులు చేస్తూ అదానీ, అంబానీలకు ఉపయోగపడే విధంగా కార్మిక చట్టాలుగా ఉన్న 44 కోడులను నాలుగు చట్టాలుగా బిజెపి ప్రభుత్వం మార్చి భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగానికి విరుద్ధంగా బిజెపి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. దేశంలో అనేక రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతుందని, దీని మూలంగా రాజ్యాంగం సంక్షేమలు పడటానికి బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. దీన్ని కమ్యూనిస్టులుగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, దేశంలో ఉన్న పేదరికంతో దరిద్రంతో పెరిగిపోతున్నకార్మికులను ఆదుకోవడానికి బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాలలో పనిచేసే కార్మికులకు పారలు, గడ్డపారలు ప్రభుత్వమే ఇవ్వాలని, 15 రోజులకు ఒకసారి వేతనాలు చెల్లించాలని, చనిపోతే 10 లక్షల రూపాయల పరిహారం అందించి, ఉపాధి హామీ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రెండు వందల రోజులు పని కల్పిస్తూ రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని, అన్ని అంశాలపై భవిష్యత్తు పోరాటాన్ని నిర్మాణం చేయడం కోసమే సదస్సులు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

# బాలవికాస స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు అభినందనీయం

**అనాథ పిల్లలకు అండగా ఉంటాను**
**పిల్లల ఉన్నత చదువులకై 1లక్ష ఆర్థిక సాయం**
**హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్**

జమ్మికుంట,ఫిబ్రవరి18( ప్రజా జ్యోతి): బాల వికాస స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సమాజ సేవలు అభినందనీయమని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు..జమ్మికుంట పట్టణం లోని నూతన వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో ఆదివారం ఏర్పాటు చేసిన వికాస బాలల పుట్టినరోజు వేడుకల్లో ముఖ్యఅతిథిగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొన్నారు.. బాల వికాస కోఆర్డినేటర్లు సభ్యులు వొడితల ప్రణవ్ కి పూలు చల్లుతూ బతుకమ్మలతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ బాల వికాస స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సమాజ సేవలు అభినందనీయమని అన్నారు. కన్నతల్లిని ఉన్న ఊరును మర్చిపోకూడదనే నానుడిని నిజం చేస్తూ బాలక్క విదేశాల్లో ఉండి ఇక్కడ చేస్తున్న సమాజసేవలో ప్రతి ఒక్కరం పాలు పంచుకోనీ వారి ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని ఆయన అన్నారు.





కాలుష్యం పెరిగిపోయి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని దానిని నివారించడానికి ప్రతి ఒక్కరు చెట్లు నాటాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ నిషేధించాలని బాల వికాస పేరుతో బట్ట బ్యాగులు తయారు చేయించి అందరికీ అందజేయాలని దానికి తన వంతు సహాయం అందిస్తానని ఆయన తెలిపారు. ఉచితాలు ఎక్కువ రోజులు నిలబడవని నైపుణ్యం పెంచుకొని ముందుకు సాగాలని ఆయన సూచించారు. వికాస బాలల పుట్టిన రోజుకు తమ తమ పనులు విడిచిపెట్టుకొని ఇంత పెద్ద మొత్తంలో హాజరైన బాల వికాస తల్లులకు అభినందనలు తెలియజేశారు. కేక్ కట్ చేసి వికాస పిల్లలకు తినిపించి వారి వారి ఉదార స్వభావాన్ని ప్రేమను చాటుకున్నారు. అనంతరం బాలవికాస సభ్యులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పొనగంటి మల్లయ్య, గూడేపు సారంగపాణి, కసబోజుల వెంకన్న, సుంకరి రమేష్, పర్లపెల్లి నాగరాజు, ఎండి సజ్జత్, ఎండి సలీం, ఎండి ఇమ్రాన్, అంబాల ప్రభాకర్, రాజేంద్రప్రసాద్, బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ సూపర్వైజర్ లత, జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, కోఆర్డినేటర్లు సుమలత, సరోజన, జ్యోతి, ఖాజాభీ, అమూల్య, బాలవికాస సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి టీంకు ఎన్క్వాస్ షీల్డ్

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 18, (ప్రజాజ్యోతి): రోగులకు అత్యుత్తమ, నాణ్యమైన వైద్య సేవలు అందించడం, ఆసుపత్రిలోని విభాగాల మెరుగైన నిర్వహణకు గానూ వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి కేంద్ర ప్రభుత్వం నుండి నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ (ఎన్క్వాస్) సర్టిఫికెట్ పొందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది కి ఎక్వా స్ షీల్డ్ అందజేశారు. ఫార్మసీ, ఓపీడీ, అడ్మిన్, రేడియాలజీ, ఎమర్జెన్సీ, ఆక్సిలరీ సర్వీసెస్, ఐపీడీ, ఓటీ, ల్యాబ్, మెటర్నిటీ వార్డ్ లలో అందిస్తున్న సేవలకు గానూ ఎన్ క్వాస్ సర్టిఫికేషన్, లేబర్ రూమ్ మెరుగైన నిర్వహణకు గానూ లక్ష్య ప్రోగ్రామ్ లో భాగంగా సర్టిఫికేషన్ ను, అలాగే పిడియాట్రిక్ విభాగంలో ఉత్తమ వైద్య సేవలు అందించినందుకు గానూ ముస్కాన్ సర్టిఫికేషన్ ను వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి కైవసం చేసుకుంది. అవార్డు మీ బాధ్యతను మరింత పెంచిందని, ఇదే స్పూర్తితో ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన, అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు డా. ఆర్.మహేష్ రావు, ఆఫీసు సూపరిండెంట్ నాగరాజు, డిస్టిక్ క్వాలిటీ మేనేజర్ విద్యాసాగర్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

